TGTEL/25/A0827

# ప్రజా దివాస్

తెలుగు దినపత్రిక

prajadivvs57@gmail.com

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా.. ? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా ... ? అయితే రండి ... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9000281049

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టల్‌లు కావలెను...

సంపుటి : 3 సంచిక : 254 | సోమవారం 07-09-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ మౌనిక | పేజీలు : 8 వెల 3 /-

## గాల్లో ఉండగా సాంకేతిక సమస్య..
## విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్

టేకాఫ్ అయిన కొంత సేపటికే విమానంలో సాంకేతిక సమస్య తలెత్తడంతో వెనక్కి తిరిగి వచ్చింది.







టేకాఫ్ అయిన కొంత సేపటికే విమానంలో సాంకేతిక సమస్య తలెత్తడంతో వెనక్కి తిరిగి వచ్చింది. ఈ ఘటన బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయంలో చోటుచేసుకుంది. విమానాశ్రయ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. వర్జిన్ అట్లాంటిక్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం ఆదివారం ఉదయం 8.20 గంటలకు లండన్‌కు బయలుదేరింది.
టేకాఫ్ అయిన కొద్ది సేపటికే విమానంలో సాంకేతిక సమస్య తలెత్తినట్లు గుర్తించిన పైలట్లు విమానాశ్రయ అధికారులను అప్రమత్తం చేశారు. విమానాన్ని అరగంటకు పైగా గాలిలో చక్కర్లు కొట్టించారు. అనంతరం వెనక్కి తీసుకువచ్చి విమానాశ్రయంలో 'ఎమర్జెన్సీ ల్యాండింగ్' (జుఎవతీస్త్రవఅఎవ ాఘుఅఅఱఅస్త్ర) చేశారు. ఘటన జరిగిన సమయంలో విమానంలో సిబ్బంది సహా మొత్తం 270మంది ప్రయాణికులు ఉన్నారు. ప్రయాణికులను సురక్షితంగా కిందకు దించి, విమానాన్ని తనిఖీలకు తరలించారు. ఘటనపై డీజీసీఏ అధికారులు దర్యాప్తు 2లో

## అమెరికా నుంచి బంగారం ఎందుకు
## తరలిపోతోంది?

ప్రపంచ అనిశ్చితితో దేశాలు ముందుజాగ్రత్త పడుతున్నాయి.



- నెదర్లాండ్స్ 86 టన్నులు లండన్‌కు తరలించింది.
- జర్మనీ 111 టన్నులు న్యూయార్క్ నుంచి తరలించింది.
- ఫ్రాన్స్ కూడా బంగారాన్ని తరలించింది.
- యుద్ధాలు, సంక్షోభాలు ఆర్థిక ఆందోళనలు పెంచుతున్నాయి.
- లండన్ సురక్షిత కేంద్రంగా పేరొందింది.
- బంగారం విక్రయాలు లండన్‌లో సులభం.

మిగతాది 2లో

### హెల్త్ కార్డుల విషయంలో సీఎం నిర్ణయం సంతోషపెట్టింది: ఏపీ జేఏసీ



మిగతాది 2లో

### వెలిగొండ ఫీడర్ కెనాల్‌లో యువకుల గల్లంతుపై మంత్రుల ఆరా



మిగతాది 2లో

## బీఆర్ఎస్ వైఖరి మారకపోతే..

మరో పదేళ్లూ రోడ్లపైనే: మంత్రి శ్రీధర్ బాబు

- కాంగ్రెస్ జవాబుదారీతనంతో పని చేస్తోంది.
- బీఆర్ఎస్ నేతలు అసెంబ్లీకి వస్తే సమాధానం ఇస్తాం.
- కేసీఆర్ సభకు వచ్చి అనుభవం పంచుకోవాలి.
- సోషల్ మీడియా విష ప్రచారాన్ని తిప్పికొట్టాలి.



భారత రాష్ట్ర సమితి నేతలతో రోడ్లపై మాట్లాడించడం కాదు.. అసెంబ్లీకి వస్తే సమాధానం చెప్తామని తెలంగాణ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. పదేళ్లు సీఎంగా పనిచేసిన కేసీఆర్ సభకు వచ్చి.. వారి అనుభవాన్ని పంచుకోవాలన్నారు. ఇందిరాపార్క్ వద్ద పీసీసీ ఆధ్వర్యంలో చేపట్టిన మహాధర్నాలో మంత్రులు పొన్నం ప్రభాకర్, అజహరుద్దీన్‌తో పాటు ముఖ్యనేతలు జగ్గారెడ్డి, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జవాబుదారీతనంతో పని చేస్తోందన్నారు. "విపక్షాలు సోషల్ మీడియాలో చేస్తున్న విష ప్రచారాలను తిప్పికొట్టాలి. ఆర్టీసీ బస్సుల్లో కాంగ్రెస్ కార్యకర్తలు మాత్రమే ఉచిత ప్రయాణం చేస్తున్నారా? పేదల ఇళ్లకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పేజి 2లో

## ఏపీలో కొత్త పింఛన్లు..
## దరఖాస్తులకు ప్రభుత్వం శ్రీకారం






అమరావతి: ఏపీలో కొత్త పింఛన్ల కోసం దరఖాస్తుల స్వీకరణకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు సహా వివిధ వర్గాల నుంచి సెప్టెంబర్ 7 నుంచి 16 వరకు దరఖాస్తులు స్వీకరించనుంది. స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి.. దరఖాస్తుల పరిశీలన, అర్హత నిర్ధరణ అనంతరం దశలవారీగా కొత్త పింఛన్లు మంజూరు చేయనున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 61,92,396 మంది పింఛనుదారులకు నెలకు రూ.2,694 కోట్ల మేర పంపిణీ చేస్తుండగా.. ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు పింఛన్ల కోసం రూ.73,508 కోట్లు ఖర్చు చేసింది.

## ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని
## నిలదీయాలి..
## కేసీఆర్ దిశానిర్దేశం




### బీఆర్ఎస్ఎల్పీ సమావేశంలో పార్టీ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలకు కేసీఆర్ దిశానిర్దేశం




- అసెంబ్లీ సమావేశాలకు అందరూ తప్పకుండా హాజరుకావాలి
- ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయాలి
- కాంగ్రెస్, బీజేపీ విధానాలను ఉభయసభల్లో ఎండగట్టాలి
- కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన అట్టర్‌ఫ్లాప్
- రేవంత్ చిల్లర మాటలు మాట్లాడుతున్నారు
- స్పీకర్ పక్షపాత వైఖరిపై కేసీఆర్ ఆగ్రహం

బీఆర్ఎస్ఎల్పీ సమావేశంలో పార్టీ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. రేపటి నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో కేసీఆర్ మాట్లాడారు.. అసెంబ్లీ సమావేశాలకు అందరూ తప్పకుండా హాజరుకావాలన్నారు. శాసనసభ, మండలిలో జరిగే ప్రతి చర్చలో పాల్గొనాలి. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయాలి. కాంగ్రెస్, బీజేపీ విధానాలను ఉభయసభల్లో ఎండగట్టాలన్నారు.
సీఎం రేవంత్ అసెంబ్లీలో, బయట బూతులు మాట్లాడుతున్నారని కేసీఆర్ ఫైర్ అయ్యారు. పాలన చేతకాక ఈ తరహాలో వ్యవహరిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల పాలన అట్టర్‌ఫ్లాప్ అని అన్నారు. కాంగ్రెస్ థర్డ్ క్లాస్ పాలన కొనసాగిస్తోంది. కాంగ్రెస్ పోవడం ఖాయమని అర్థమైంది. రేవంత్ చిల్లర మాటలు మాట్లాడుతున్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి ఖాయం. ఈ విషయం ఆ పార్టీ నేతలకు అర్థమైంది. అందుకే ఈ దోపిడీ చేస్తున్నారు. స్పీకర్ పక్షపాత వైఖరి అప్రజాస్వామికమన్నారు. సభలో స్పీకర్ పక్షపాత వైఖరితో వ్యవహరిస్తున్నారని కేసీఆర్ వేలెత్తిచూపారు. పేజి 2లో

### గ్రామ నిధులు నేరుగా సర్పంచులకే అందేలా త్వరలో కొత్త బిల్లు: మంత్రి సీతక్క



మిగతాది 2లో

### ఫోక్ డ్యాన్సర్ మాధురి రాథోడ్ ఆత్మహత్యాయత్న



మిగతాది 2లో

# సంపాదకీయం

## రేవంత్‌కు రెండో చాన్స్ ఉందా...

ఇల్లు అలకగానే పండుగ కాదు అన్నట్టుగా రేవంత్‌రెడ్డి పరిస్థితి ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో ఏర్పడుతున్న వ్యతిరేకతను పోగొట్టడానికి ఆయనకు నికరంగా ఏడాది మాత్రమే సమయం మిగిలి ఉంది. చివరి సంవత్సరంలో ఎన్ని విన్యాసాలు చేసినా ప్రజాభిప్రాయం మారదు.

తాను బలపడుతూ, పార్టీ కూడా బలపడేలా చేయాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్‌పైన పడింది. కొండా సురేఖ ఎపిసోడ్‌లో పార్టీ అధిష్ఠానం అండగా నిలబడటం రేవంత్‌కు ఒకింత ఊరట కలిగించే అంశమే.

తెలుగునాట రెండో పర్యాయం అధికారంలోకి రావడం అంత ఆషామాషీ కాదు. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర రెడ్డి, రాష్ట్రం విడిపోయిన తర్వాత కేసీఆర్ మాత్రమే రెండో పర్యాయం అధికారంలోకి రాగలిగారు.

పార్టీ ఏదైనా మొత్తం యంత్రాంగం ఒక్కటిగా నిలబడి ముఖ్యమంత్రిని మోసిన సందర్భాలలోనే చంద్రబాబు అయినా, రాజశేఖర రెడ్డి అయినా, కేసీఆర్ అయినా రెండోమారు అధికారంలోకి రాగలిగారు. మొత్తం పార్టీ యంత్రాంగం ముఖ్యమంత్రులను సొంతం చేసుకోని సందర్భాలలో ఇదే నాయకులు ఓడిపోయారు.

ముఖ్యమంత్రి రేవంత్ మళ్లీ అధికారంలోకి రావాలంటే ముందుగా మొత్తం కాంగ్రెస్ పార్టీ ఆయనను సొంతం చేసుకోవాలి. కార్యకర్తల నుంచి నాయకుల వరకు అందరూ రేవంత్ నాయకత్వానికి జై కొట్టాలి. అలా అందరూ తన నాయకత్వాన్ని ఆమోదించేలా చేసుకోవాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్‌పైన కూడా ఉంటుంది. కాంగ్రెస్ అధిష్ఠానం అండదండలు కూడా ఉన్నందున తనను తాను బలమైన నాయకుడిగా తీర్చి దిద్దుకోవడానికి రేవంత్‌కు ఇదొక సదవకాశం.

కాంగ్రెస్‌లో గ్రూపులు ఉండటం చూసి ఆశ్చర్యపోకూడదు. లేకపోతే ఆశ్చర్యపోవాలి. ఎన్నికల్లో గెలవడానికి సామాజిక సమీకరణలు మాత్రమే సరిపోవు. మొత్తంగా ప్రజల్లో సానుకూల అభిప్రాయం ఏర్పడాలి. అదే సమయంలో సీఎం ఎవరైనా వారి నాయకత్వం పట్ల ప్రజల్లో కూడా విశ్వాసం ఏర్పడాలి.

రేవంత్ కూడా సీఎంగా ఐదేళ్లపాటు కొనసాగి పూర్తి కాలం పదవిలో ఉంటారని అనడంలో ప్రస్తుతానికి సందేహం లేదు. కాంగట?స్రలో ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉండటమే ఒక రికార్డు. అలాంటిది రెండో పర్యాయం పార్టీని గెలిపించుకొని అధికారంలో కొనసాగడం గొప్ప విషయమే అవుతుంది.

పార్టీలోని అన్ని గ్రూపులను తన వైపునకు మళ్లించుకొని అందరూ రేవంత్ గ్రూపు మాత్రమే అని రుజువు చేసుకోగలిగినప్పుడే ఆయన శక్తి సామర్థ్యాలు వెల్లడవుతాయి. రాజకీయ ప్రత్యర్థుల నుంచి ఎదురయ్యే దాడుల నుంచి తప్పించుకొని బలంగా నిలబడే వారే నిజమైన నాయకుడిగా ఆవిష్కృతుడవుతారు.

తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో కొండా సురేఖ వ్యవహారం టీ కప్పులో తుపానుగా చల్లబడిపోతుందా? లేక మునుముందు కొత్త సవాళ్లకు దారి తీస్తుందా? ఇది ఇప్పటికిప్పుడు చెప్పలేని పరిస్థితి. సురేఖ ఎపిసోడ్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ హైకమాండ్ వద్ద తన మాట నెగ్గించుకుని... ఆమెను బర్తరఫ్ చేసి పార్టీలో-- ప్రభుత్వంలో తన పట్టు పెంచుకున్నట్టు కనిపిస్తున్నారు. కానీ, సవాళ్లు మాత్రం తొలగిపోలేదు. తెలంగాణ కాంగ్రెస్ పైకి ఒక్కటిగా కనిపిస్తున్నా అంతర్గతంగా మూడు గ్రూపులుగా ఉంది. ఇప్పటి వరకు అచ్చ కాంగ్రెస్, పచ్చ కాంగ్రెస్ అని రెండు గ్రూపులు ఉండగా... ఇప్పుడు రాజశేఖరరెడ్డి వర్గం కూడా తెర మీదకు వచ్చింది. పార్టీలో ప్రత్యర్థులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని పచ్చ కాంగ్రెస్ ప్రతినిధిగా అభివర్ణిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ నుంచి వచ్చిన వారిని పచ్చ కాంగ్రెస్ వాళ్లు అని అంటున్నారు. అయితే, తెలంగాణ ఏర్పడిన తర్వాత అచ్చ కాంగ్రెస్ నాయకులుగానీ, రాజశేఖరరెడ్డి వర్గంగానీ పార్టీని అధికారంలోకి తీసుకురాలేకపోయారు. చివరకు తెలుగుదేశం పార్టీ నుంచి వచ్చిన రేవంత్‌రెడ్డి చేతికి పార్టీ పగ్గాలు అప్పగించిన తర్వాత 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఈ వాస్తవాన్ని గుర్తించిన కాంగ్రెస్ అధిష్ఠానం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ఎన్ని ఫిర్యాదులు అందినా ఆయా సందర్భాలలో అండగా నిలిచింది. తాజాగా సురేఖ ఉదంతంలో కూడా ముఖ్యమంత్రి అభిప్రాయానికి విలువ ఇచ్చి ఆమెను బర్తరఫ్ చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అయితే... పార్టీ అధిష్ఠానం ఈ నిర్ణయం తీసుకునే ముందు దాన్ని అడ్డుకొనే ప్రయత్నాలు జరగకపోలేదు. ఇద్దరు ముగ్గురు మంత్రులు బర్తరఫ్ నిర్ణయాన్ని అడ్డుకొనే ప్రయత్నం చేశారు. ఈ కారణంగానే నిర్ణయం తీసుకోవడంలో జాప్యం జరిగింది. కొండా సురేఖను బర్తరఫ్ చేయనిస్తే రేవంత్‌రెడ్డి బలపడతారన్న ఉద్దేశంతోనే ఈ ప్రయత్నాలు జరిగినట్టు చెబుతున్నారు. అయితే, రేవంత్‌రెడ్డిని కాదనుకునే పరిస్థితి లేకపోవడం, జరిగిన దానిపట్ల విచారం వ్యక్తం చేయడానికి కూడా సురేఖ సిద్ధపడకపోవడంతో పార్టీ అధిష్ఠానం బర్తరఫ్ నిర్ణయం వైపు మొగ్గు చూపాల్సి వచ్చింది.

### ఏమిటి కారణం...

ఈ మొత్తం వ్యవహారంలో కొండా సురేఖది స్వయం కృతాపరాధమా? లేక వ్యూహాత్మకమా? అన్నది ఇప్పుడే చెప్పలేం. గతంలో కూడా ఆమె దుందుడుకు నిర్ణయాలు తీసుకున్న చరిత్ర ఉంది. కాంగ్రెస్ పార్టీలో ఆమె రాజశేఖరరెడ్డి అనుచరురాలిగా ఉండేవారు. రాజశేఖరరెడ్డి మరణానంతరం జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని కోరుకున్నారు. అయితే, పార్టీ అధిష్ఠానం మాత్రం కొణిజేటి రోశయ్యను ముఖ్యమంత్రిగా ఎంపిక చేసింది. దీంతో కినుక వహించిన సురేఖ మంత్రి పదవికి రాజీనామా చేసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయితే తెలంగాణ వాదులు జగన్మోహన్‌రెడ్డిని తీవ్రంగా వ్యతిరేకించారు. ఫలితంగా తెలంగాణలో ఆయన తన దుకాణం మూసుకోవలసి వచ్చింది. దీంతో సురేఖ తెలంగాణ రాష్ట్ర సమితిలో చేరి ఎమ్మెల్యే అయ్యారు. అక్కడ కూడా ఇమడలేక ఆమె మళ్లీ కాంగ్రెస్‌లో చేరారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో మూడు గ్రూపులలో ఒకటైన రాజశేఖరరెడ్డి వర్గం విషయానికి వద్దాం! రాజశేఖరరెడ్డిని విపరీతంగా అభిమానించిన వర్గం తమ ప్రాంతానికి చెందిన రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని మాత్రం అంగీకరించలేకపోతోంది. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ వర్గంలో ఉన్నవారందరికీ ఏవో మేళ్లు చేశారని చెబుతున్నారు. ఈ కారణంగానే వారందరూ వైఎస్ఆర్‌ను అభిమానిస్తూ వచ్చారు. ఆర్థిక ప్రయోజనాలు కలిగించే మేళ్లు చేయడంతో పాటు రాజశేఖరరెడ్డి ఆప్యాయత ప్రదర్శించేవారు. ఇప్పుడు రేవంత్‌రెడ్డి విషయంలో ఆప్యాయతతోపాటు ఆర్థిక ప్రయోజనం కలిగించే మేళ్లు కరువయ్యాయని చెబుతున్నారు. ఈ కారణంగానే తెలంగాణలో రాజశేఖరరెడ్డి రాజ్యం తెస్తామన్న మాటలు వినిపిస్తున్నాయి. ఇక ఒరిజినల్ కాంగ్రెస్ పార్టీ విషయానికి వద్దాం! గత వారం నేను చెప్పినట్టుగా తెలంగాణ కాంగ్రెస్‌లో నాయకులు బలంగా ఎదగకుండా రాజశేఖరరెడ్డి అడ్డుకున్నారు. ఈ కారణంగానే 2014 ఎన్నికల్లో పార్టీ గెలుస్తుందో లేదో తెలియకపోయినా అనేక మంది ముఖ్యమంత్రి అభ్యర్థులుగా తెరమీదకు వచ్చారు. ఫలితంగా ఎన్నికల్లో పార్టీకి సారథ్యం వహించగల నాయకులు కరువయ్యారు. చివరకు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసినా కాంగ్రెస్ మాత్రం అధికారానికి ఆమడ దూరంలోనే ఆగిపోయింది. గాలి వాటంగా పార్టీ అధికారంలోకి వస్తే ముఖ్యమంత్రి కావాలనుకున్నారే కానీ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ఎవరూ బాధ్యత తీసుకోలేకపోయారు. ఈ నేపథ్యంలోనే రాహుల్‌గాంధీ పార్టీ పగ్గాలను రేవంత్‌రెడ్డికి అప్పగించారు. దీంతో కాంగ్రెస్ పార్టీలో పచ్చ కాంగ్రెస్ అని ప్రత్యర్థులు పిలుచుకొనే మూడో వర్గం అవతరించింది. ఈ వర్గంలోని వారందరూ అప్పటి వరకూ ఏక నాయకత్వంలోని తెలుగుదేశం పార్టీలో ఉండి వచ్చినవారే. చంద్రబాబు నాయకత్వంలో ఆయన సలహాలు సూచనల మేరకు పనిచేసినవారు కనుక కాంగ్రెస్ సంస్కృతిని ఒంటబట్టించుకోలేకపోయారు. ఇప్పటికీ కాంగ్రెస్‌లోని ఈ వర్గానిది అదే పరిస్థితి. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విషయమే తీసుకుందాం. ఇప్పుడు ఉన్న మంత్రులందరికంటే ఆయనే సీనియర్. ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు, కేసీఆర్ మంత్రివర్గాలలో ఆయన పనిచేశారు. అయితే, కాంగ్రెస్ పార్టీలో మాత్రం ఆయనను జూనియర్‌గానే చూస్తారు. తుమ్మలకు కూడా కాంగ్రెస్ అధిష్ఠానం అంటే ఏమిటో, వారితో ఎలా మెలగాలో తెలియదు. రేవంత్‌రెడ్డి కారణంగానే ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంత్రి సీతక్కది కూడా ఇంచుమించు ఇదే పరిస్థితి. కాంగ్రెస్ సంస్కృతి ఒంటబట్టకపోవడం వల్ల ఈ వర్గం ఒకింత అసౌకర్యానికి గురవుతోంది. ఇప్పుడు ఈ మూడు వర్గాలనూ సమన్వయం చేసుకుంటూ తాను బలపడుతూ, పార్టీ కూడా బలపడేలా చేయాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పైన పడింది.

### రెండోసారి ఈజీ కాదు...

సురేఖ ఎపిసోడ్‌లో పార్టీ అధిష్ఠానం అండగా నిలబడటం రేవంత్‌రెడ్డికి ఒకింత ఊరట కలిగించే అంశమే. అయినప్పటికీ ఇల్లు అలకగానే పండుగ కాదు అన్నట్టుగా ఆయన

## అమెరికా నుంచి బంగారం ఎందుకు తరలిపోతోంది?

మొదటిపేజీ తరువాయి

యుద్ధాల అనిశ్చితి కొనసాగుతుండగానే... వివిధ దేశాలు అమెరికా నుంచి బంగారాన్ని తరలిస్తుండటం అంతర్జాతీయంగా చర్చనీయాంశమవుతోంది. గత వారం నెదర్లాండ్స్ ఇప్పటిదాకా తాను అమెరికాలో దాచుకున్న బంగారాన్ని లండన్‌కు బదిలీ చేయటం తాజా పరిణామం. కారణమేంటంటే... 'సంక్లిష్ట సంక్షోభానికి ముందస్తు తయారీ' అంటూ నెదర్లాండ్స్ బదులివ్వటం ఆసక్తికరం! ఇంతకూ ఏం జరుగుతోంది? ఎందుకని అమెరికా నుంచి బంగారాన్ని వివిధ దేశాలు తరలిస్తున్నాయి?

నెదర్లాండ్స్ ఒక్కటే కాదు... కొద్దికాలం ముందు ఫ్రాన్స్, జర్మనీ తదితర దేశాల కేంద్ర బ్యాంకులు కూడా ఎన్నాళ్లుగానో అమెరికాలో భద్రపరుచుకున్న టన్నుల కొద్దీ బంగారాన్ని తరలించాయి. ప్రపంచవ్యాప్తంగా అనిశ్చిత పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఐరోపా దేశాలు ఈ నిర్ణయం తీసుకోవడానికి గల కారణాలను నిపుణులు విశ్లేషిస్తున్నారు. సమీప భవిష్యత్తులో ఏదైనా తీవ్రమైన ఆర్థిక కుదుపును ఈ దేశాలు ఊహిస్తున్నాయా అనే సందేహమూ కలుగుతోంది.

యుద్ధాలు జరుగుతున్నప్పుడు, వాణిజ్యపరమైన ఉద్రిక్తతలు నెలకొన్నప్పుడు అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక ఒడుదుడుకులను తట్టుకోవడానికి బంగారాన్ని విక్రయించడం, తనఖాపెట్టడం వంటి చర్యలను వివిధ దేశాల కేంద్ర బ్యాంకులు అనుసరిస్తుంటాయి. ద్రవ్యలభ్యతను పెంచుకొని ఆర్థిక కష్టాల నుంచి గట్టెక్కడానికి కూడా ఇది దోహదపడుతుంది. అయితే నెదర్లాండ్స్ చెప్పినట్లు... సంక్లిష్ట ఆర్థిక సంక్షోభం వస్తుందా అనే ప్రశ్నకు ఇప్పటికిప్పుడు అలాంటి పరిస్థితులు లేవన్నదే నిపుణుల మాట. అయినా ... ప్రస్తుత ప్రపంచ భౌగోళిక, రాజకీయ పరిస్థితుల దృష్ట్యా ఆయా దేశాలు ముందు జాగ్రత్త పడుతున్నాయన్నది మాత్రం స్పష్టమవుతోంది. వివిధ దేశాల్లోని సాయుధ ఘర్షణలు ముఖ్యంగా రష్యా-ఉక్రెయిన్, అమెరికా-ఇరాన్ యుద్ధాలు ప్రపంచవ్యాప్తంగా ద్రవ్యోల్బణాన్ని తీవ్రతరం చేస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అన్ని దేశాలపైనా వాణిజ్య సుంకాలను విధిస్తుండడంతో ఆర్థికపరమైన అనిశ్చితీ సర్వత్రా తలెత్తుతోంది. చిరకాల మిత్ర దేశం, పొరుగునున్న కెనడాపై కూడా ట్రంప్ కాలుదువ్వుతున్న పరిస్థితుల్లో.. అమెరికాలో ప్రచ్ఛన్న యుద్ధ కాలం నుంచి నిల్వ చేసిన బంగారంపై ఐరోపా దేశాలు వ్యూహాలను మార్చుకుంటున్నాయి. సుదూరంగా కాకుండా తమకు దగ్గర్లోకి తమ బంగారాన్ని చేర్చుకుంటున్నాయి. అందుకే... అమెరికా, కెనడాలలో నిల్వ చేసిన 313 టన్నుల బంగారంలో సుమారు 86 టన్నులను నెదర్లాండ్స్ లండన్‌లోని బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ ఖజానాకు చేర్చింది. న్యూయార్క్ నుంచి 111 టన్నుల బంగారాన్ని తరలించినట్లు జర్మనీకి చెందిన బుందెష్‌బ్యాంక్ కొన్ని నెలల క్రితం వెల్లడించింది. ఫ్రాన్స్ నుంచి కూడా ఇటువంటి ప్రకటనే వెలువడింది. ఇవన్నీ లండన్‌లోని బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్‌కు ఆ మొత్తాన్ని తరలించడం గమనార్హం.

బంగారం నిల్వలకు ప్రపంచంలోనే అత్యంత సురక్షిత స్థావరంగా లండన్‌లోని బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్‌కు శతాబ్దాలుగా పేరుంది. సెంట్రల్ లండన్‌లో కట్టుదిట్టమైన భద్రత కలిగిన భారీ నేలమాళిగలు దీనికి ఉన్నాయి. ఇక్కడ నిల్వచేసుకున్న బంగారాన్ని మరో చోటుకు తరలించాల్సిన అవసరం లేకుండానే ఏ క్షణంలోనైనా విక్రయించుకోవచ్చు. కేవలం ఖాతాలో సర్దుబాటుతో బంగారాన్ని కొనుగోలు చేయవచ్చు. విక్రయించవచ్చు. బంగారం క్రయవిక్రయాలకు లండన్ అన్నివిధాలా అత్యుత్తమమైన ప్రదేశమని వివిధ దేశాలు భావిస్తున్నందునే అమెరికా నుంచి వ్యూహాత్మకంగా నిల్వలను తరలిస్తున్నాయి. బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ ఖజానాలో 5వేల టన్నుల వరకు బంగారాన్ని నిల్వ చేసే సదుపాయం ఉందని సమాచారం.

## బీఆర్ఎస్ వైఖరి మారకపోతే..

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో పేదలకు రేషన్ కార్డు కూడా ఇవ్వకుండానే దౌర్భాగ్య పాలన పదేళ్లపాటు సాగింది. బీఆర్ఎస్, భాజపా కార్యకర్తలకు రేషన్ కార్డు రాలేదా? సన్నబియ్యం తీసుకోవట్లేదా? రెండున్నరేళ్లలోనే రైతుల ఖాతాల్లోకి రూ. 1.60 లక్షల కోట్లు జమచేశాం. మళ్లీ ఎన్నికలకు వెళ్లేలోపు.. ఆరు గ్యారంటీలను సంపూర్ణంగా అమలు చేస్తాం. రూ. 8 లక్షల కోట్ల అప్పు ఉన్న రాష్ట్రాన్ని కేసీఆర్ మాకు అప్పగించారు. ఆ అప్పుపై అసలు, వడ్డీ చెల్లిస్తూ.. సంక్షేమం కూడా అమలు చేస్తున్నాం. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఒక్కసారి కూడా గ్రేడ్ 1 నియామకాలు జరగలేదు. ఇకనైనా బీఆర్ఎస్ నాయకుడి వైఖరి మారకుంటే.. మరో పదేళ్లు కూడా వాళ్లు రోడ్ల మీదనే ఉంటారు" అని శ్రీధర్ బాబు అన్నారు.

## గ్రామ నిధులు నేరుగా సర్పంచులకే అందేలా త్వరలో కొత్త బిల్లు: మంత్రి సీతక్క

మొదటిపేజీ తరువాయి

గచ్చిబౌలి: గ్రామ సర్పంచులు నిత్యం ఎదురయ్యే ఒత్తిళ్లు, విమర్శలను తట్టుకొని మానసిక స్థైర్యంతో ముందుకు సాగాలని మంత్రి సీతక్క అన్నారు. నిధుల విడుదల విషయంలో ఉప సర్పంచుల చెక్ పవర్‌కు సంబంధించి గత ప్రభుత్వ హయాంలో వచ్చిన చట్టంలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయన్నారు. ఈ అంశాన్ని ఇప్పటికే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు మంత్రి తెలిపారు. గ్రామాలకు అభివృద్ధి నిధులు ఆగిపోకుండా.. నిధులు నేరుగా సర్పంచులకే అందేలా త్వరలో అసెంబ్లీలో కొత్త బిల్లు ప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు. ఆదివారం గచ్చిబౌలిలోని బ్రహ్మకుమారీస్ శాంతి సరోవర్‌లో సర్పంచుల కోసం 'సమర్థవంతమైన నాయకత్వం ద్వారా గ్రామ ప్రగతి' అనే అంశంపై ఒక రోజు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సీతక్క మాట్లాడుతూ.. గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయడమే కాదు ప్రజల్లో నైతిక విలువలను పెంపొందించే దిశగా సర్పంచులు నాయకత్వం వహించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన 9 రకాల ఆదర్శ గ్రామ అంశాలను సర్పంచులు ప్రతి ఒక్కరూ అనుసరించాలని సూచించారు. మానసిక ఆరోగ్యం పరిరక్షణ పట్ల సర్పంచులకు అవగాహన కల్పించేందుకు ఈ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రాజయోగిని బ్రహ్మకుమారి సంతోష్ దీదీ మాట్లాడుతూ.. సర్పంచులు నిస్వార్థంగా ప్రజాసేవ చేయాలని అన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య దేవరాజన్, శాంతి సరోవర్ డైరెక్టర్ కుల్‌దీప్ తదితరులు పాల్గొన్నారు.

## వెలిగొండ ఫీడర్ కెనాల్‌లో యువకుల గల్లంతుపై మంత్రుల ఆరా

మొదటిపేజీ తరువాయి



మార్కాపురం అర్బన్: మార్కాపురం జిల్లా వెలిగొండ ప్రాజెక్ట్ ఫీడర్ కెనాల్‌లో ఇద్దరు యువకుల గల్లంతుపై మంత్రి నిమ్మల రామానాయుడు జిల్లా కలెక్టర్, ఎస్పీలతో ఫోన్‌లో మాట్లాడారు. కటకాని పల్లెకు చెందిన ఇద్దరు యువకులు గల్లంతుపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. యువకుల మృతదేహాల గాలింపు చర్యలు విస్తృతం చేయాలని ఆదేశించారు. ఫీడర్ కెనాల్‌లో నీరు వేగంగా వస్తుంది కాబట్టి, ఎవరూ కూడా నీళ్లలో దిగవద్దని తెలిపారు. నల్లమల సాగర్‌లో ఎగుడు దిగుడులు ఉండడంతో, ఎక్కడ ఎంత లోతు ఉంటుందో అంచనా వేయడం కష్టం కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఫీడర్ కెనాల్, నల్లమల సాగర్ దగ్గర పోలీస్, రెవెన్యూ అధికారులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

మంత్రి గొట్టిపాటి ఆరా

వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్‌లో యువకులు గల్లంతుపై మంత్రి గొట్టిపాటి రవి ఆరా తీశారు. ఎస్పీ, అధికారులతో మాట్లాడారు. యువకుల ఆచూకీ కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. గత రెండు రోజుల నుంచి డ్రోన్‌ల ద్వారా గాలింపు చర్యలు చేపట్టినట్లు మంత్రికి అధికారులు తెలిపారు. ఫీడర్ కెనాల్ వెంట పెట్రోలింగ్ ఏర్పాటు చేయాలని ఎస్పీని మంత్రి కోరారు.

## గాల్లో ఉండగా సాంకేతిక సమస్య.. విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్

మొదటిపేజీ తరువాయి

టేకాఫ్ అయిన కొంత సేపటికే విమానంలో సాంకేతిక సమస్య తలెత్తడంతో వెనక్కి తిరిగి వచ్చింది. ఈ ఘటన బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయంలో చోటుచేసుకుంది. విమానాశ్రయ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం.. వర్జిన్ అట్లాంటిక్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం ఆదివారం ఉదయం 8.20 గంటలకు లండన్‌కు బయల్దేరింది.

టేకాఫ్ అయిన కొద్ది సేపటికే విమానంలో సాంకేతిక సమస్య తలెత్తినట్లు గుర్తించిన పైలట్లు విమానాశ్రయ అధికారులను అప్రమత్తం చేశారు. విమానాన్ని అరగంటకు పైగా గాలిలో చక్కర్లు కొట్టించారు. అనంతరం వెనక్కి తీసుకువచ్చి విమానాశ్రయంలో ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేశారు. ఘటన జరిగిన సమయంలో విమానంలో సిబ్బంది సహా మొత్తం 270మంది ప్రయాణికులు ఉన్నారు. ప్రయాణికులను సురక్షితంగా కిందకు దించి, విమానాన్ని తనిఖీలకు తరలించారు. ఘటనపై డీజీసీఏ అధికారులు దర్యాప్తు చేపట్టారు.

## ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయాలి.. కేసీఆర్ దిశానిర్దేశం

మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ఎల్పీ సమావేశంలో పార్టీ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. రేపటి నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో కేసీఆర్ మాట్లాడుతూ.. అసెంబ్లీ సమావేశాలకు అందరూ తప్పకుండా హాజరుకావాలన్నారు. శాసనసభ, మండలిలో జరిగే ప్రతి చర్చలో పాల్గొనాలి. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయాలి. కాంగ్రెస్, బీజేపీ విధానాలను ఉభయసభల్లో ఎండగట్టాలన్నారు.

సీఎం రేవంత్ అసెంబ్లీలో, బయట బూతులు మాట్లాడుతున్నారని కేసీఆర్ ఫైర్ అయ్యారు. పాలన చేతకాక ఈ తరహాలో వ్యవహరిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల పాలన అట్టర్‌ఫ్లాప్ అని అన్నారు. కాంగ్రెస్ థర్డ్ క్లాస్ పాలన కొనసాగిస్తోంది. కాంగ్రెస్ పోవడం ఖాయమని అర్థమైంది. రేవంత్ చిల్లర మాటలు మాట్లాడుతున్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి ఖాయం. ఈ విషయం ఆ పార్టీ నేతలకు అర్థమైంది. అందుకే ఈ దోపిడీ చేస్తున్నారు. స్పీకర్ పక్షపాత వైఖరి అప్రజాస్వామికమన్నారు. సభలో స్పీకర్ పక్షపాత వైఖరితో వ్యవహరిస్తున్నారని కేసీఆర్ పేర్కొన్నారు.

బూతుల వీరుడితో చర్చకు అసెంబ్లీకి రమ్మంటున్నారు. నా చావు కోరుతూ పదే పదే మాట్లాడుతున్నారు. రాష్ట్రప్రభుత్వం అన్ని రంగాల్లో ఘోరంగా విఫలమైంది. తెలంగాణ రైజింగ్ కాదు.. డౌన్ ఫాల్ అవుతోందన్నారు కేసీఆర్ .

## హెల్త్ కార్డుల విషయంలో సీఎం నిర్ణయం సంతోషపెట్టింది: ఏపీ జేఏసీ

మొదటిపేజీ తరువాయి

అమరావతి: సెప్టెంబర్ 5న జరిగిన చర్చల్లో సమస్యలపై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారని ఏపీ జేఏసీ ఛైర్మన్ విద్యాసాగర్ తెలిపారు. చర్చలకు సంబంధించిన వివరాలను విద్యాసాగర్ మీడియాకు వెల్లడించారు. "ఏపీజేఏసీ అతిపెద్ద వ్యవస్థ. అయితే, హెల్త్ కార్డు వ్యవస్థ సరిగా పనిచేయట్లేదు. హెల్త్ కార్డు విధానంపై సీఎంతో సమావేశంలో పట్టుబట్టాం. ఆస్పత్రుల్లో చెల్లింపులు సరిగా లేకపోవడంతో ఉద్యోగులు ఇబ్బందులకు గురవుతున్నారు. హెల్త్ కార్డుల విషయంలో సీఎం నిర్ణయం చాలా సంతోషంగా ఉంది.

## ఫోక్ డ్యాన్సర్ మాధురి రాథోడ్ ఆత్మహత్యాయత్నం

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ఫోక్ డ్యాన్సర్ మాధురి రాథోడ్ ఆత్మహత్యకు యత్నించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఫ్యాన్‌కు ఉరివేసుకుంటుండగా కుటుంబసభ్యులు గది తలుపులు పగులగొట్టి ఆమెను కాపాడారు. ప్రస్తుతం మాధురి రాథోడ్‌కు ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నట్లు సమాచారం.

పెళ్లి చేసుకుంటానని చెప్పి ఫోక్ డ్యాన్సర్ ఈశ్వర్‌సాయి తనను మోసం చేశాడని.. ఫిర్యాదు చేసినా అతడిపై చర్యలు తీసుకోలేదని మాధురి ఆరోపిస్తోంది. ఈ క్రమంలోనే ఆమె మనస్తాపానికి గురై ఆత్మహత్యకు యత్నించినట్లు తెలుస్తోంది.

## నాపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన కానిస్టేబుల్‌ను అరెస్ట్ చేయాలి: కవిత



బంజారాహిల్స్: సామాజిక మాధ్యమాల్లో తనపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన చేసిన కానిస్టేబుల్‌ను సర్వీస్ నుంచి రిమూవ్ చేయకుండా రాష్ట్ర డీజీపీ సస్పెండ్‌తోనే సరిపెట్టారని తెలంగాణ రక్షణసేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత (ఖుజఉష్త్రు) ఆగ్రహం వ్యక్తం చేశారు. అతడిపై కేసు పెట్టి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే చర్యలు చేపట్టకుంటే.. అంతర్జాతీయ వేదికలపై ప్రభుత్వం తీరును ఎండగడతానని హెచ్చరించారు. ఆదివారం బంజారాహిల్స్‌లోని తెలంగాణ రక్షణసేన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో కవిత మాట్లాడారు.

మహిళలపై అసభ్యంగా మాట్లాడిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవాలో భారతీయ న్యాయ సంహిత సెక్షన్లు చెబుతున్నాయని, అవి డీజీపీకి తెలియదా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి మూడేళ్లయినా.. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు కల్లలు గానే మిగిలిపోయాయన్నారు. బీసీల కోసం ధర్నాలు చేస్తామని కాంగ్రెస్ నేతలు చెప్పడం పెద్ద జోక్ అని కవిత అన్నారు. 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి మోసం చేశారని ఆక్షేపించారు. మాజీ మంత్రి కొండా సురేఖ అంశం ఆ పార్టీ అంతర్గత విషయమన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి: బావుసాయిపేటలోని నిరుపేద కుటుంబానికి రూ. 25 వేల ఆర్థిక సాయం

- విధి వంచిత కుటుంబానికి అండగా పూర్వ విద్యార్థులు: ఉదారత చాటుకున్న రుద్రంగి జడ్పీహెచ్ఎస్ మిత్రబృందం



కొనరావుపేట మండలం / సెప్టెంబర్ 06 ప్రజాదివాస్

విధి వంచించిన ఓ నిరుపేద కుటుంబానికి రుద్రంగి జడ్పీహెచ్ఎస్ 2000–2001 పదో తరగతి పూర్వ విద్యార్థులు దాతృత్వం చాటుకుని ఆర్థిక సాయం అందించారు. కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామానికి చెందిన వడ్నాల రాజు (18) రెండు నెలల క్రితం చందుర్తి మండలం ఎన్గల్ గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందాడు. తండ్రి చిన్నతనంలోనే అనారోగ్యంతో చనిపోవడంతో, రాజు చదువుకుంటూనే చిన్న చిన్న పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. రాజు ఆకస్మిక మరణంతో ఆ నిరుపేద కుటుంబం పెద్దదిక్కును కోల్పోయింది. మృతుడికి ఎనిమిదో తరగతి చదువుతున్న చెల్లెలు వైష్ణవి, తీవ్ర అనారోగ్యంతో మంచానికే పరిమితమైన తల్లి రాజేశ్వరి ఉన్నారు. సొంత ఇల్లు, ఆస్తులు లేక తీవ్ర పేదరికంలో మగ్గుతున్న ఆ కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న రుద్రంగి గ్రానూ 2000–2001 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం బాధితుల ఇంటికి వెళ్లి రూ. 25,000 నగదును స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విధి ఆడిన వింత నాటకంలో కుటుంబ పోషకుడిని కోల్పోయి అనాథలుగా మారిన ఆ కుటుంబాన్ని స్వచ్ఛంద సంస్థలు, దాతలు ఉదారంగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అల్లూరి గంగారెడ్డి, దరిపెల్లి రవి, గడప వేణు, కాదాసు మహేందర్, కాదాసు లక్ష్మణ్, రేగుల మల్లేశం, ఆకుల రవి తదితరులు పాల్గొన్నారు.

# గోవిందరాజుల స్వామివారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్

చందుర్తి మండలం / సెప్టెంబర్ 06 ప్రజాదివాస్



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం చందుర్తి మండలం సనుగుల గ్రామంలోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత గోవిందరాజుల స్వామి వారిని ఆదివారం ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ దర్శించుకున్నారు.. ఆలయ కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్ కు ఘనస్వాగతం పలికారు.. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు..అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు..గోవింద రాజుల స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు పాడిపంటలతో సంతోషంగా ఉండాలని వేడుకున్నారు...

# రాజన్న సిరిసిల్ల జిల్లా BRS: సిరిసిల్లలో బీఆర్ఎస్ బాకీ కార్డుల పంపిణీ: కాంగ్రెస్ వైఫల్యాలపై ఇంటింటి ప్రచారం

- వంద రోజుల్లో అన్న హామీలు ఏవీ?: బీఆర్ఎస్ సిరిసిల్ల అధ్యక్షులు జిందం చక్రపాణి
- హామీల అమలుపై ప్రజలు నిలదీస్తున్నారు: మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ
- 3వ వార్డులో విస్తృతంగా బీఆర్ఎస్ నేతల నిరసన ప్రచారం

రాజన్న సిరిసిల్ల జిల్లా / సెప్టెంబర్ 06 ప్రజాదివాస్

సిరిసిల్ల పట్టణంలోని 3వ వార్డు బీఆర్ఎస్ శాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చని హామీలను ఎండగడుతూ ఇంటింటికీ 'బాకీ కార్డుల' పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సిరిసిల్ల శాఖ అధ్యక్షులు జిందం చక్రపాణి మాట్లాడుతూ, 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలతో పాటు 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని గుర్తుచేశారు. 100 రోజుల్లోనే హామీలన్నీ నెరవేరుస్తామని మోసపూరిత మాటలు చెప్పిన కాంగ్రెస్, రోజులు గడుస్తున్నా రైతులు, చేనేత, ఆటో కార్మికులు, మహిళలు,1 యువత, దివ్యాంగులు, విద్యార్థులను తీవ్రంగా మోసగించిందని మండిపడ్డారు. ప్రజలకు బాకీ పడిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను తెలియజేసేందుకే ఈ బాకీ కార్డులను పంపిణీ చేస్తున్నామన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చకపోతే ప్రజల పక్షాన పోరాటాలు చేసి, కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో మనుగడ లేకుండా చేస్తామని ఆయన హెచ్చరించారు.మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ చక్రపాణి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రోజులు గడుస్తున్నా హామీలు అమలు చేయకపోవడంతో క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందన్నారు. ప్రజాప్రతినిధులుగా వార్డుల్లో పర్యటిస్తున్నప్పుడు పెంచిన పెన్షన్, స్కూటీలు, కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం, మహిళలకు రూ. 2500 ఎప్పుడు ఇస్తారని ప్రజలు తమను నిలదీస్తున్నారని, వారికి ఏం సమాధానం చెప్పాలో తెలియక ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ప్రభుత్వమైనా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ అభివృద్ధి ధ్యేయంగా



ముందుకు సాగాలని, నెరవేర్చని హామీలతో ప్రజలను మోసగించరాదని కోరారు. కార్డుల పంపిణీ సమయంలో కాంగ్రెస్ పాలన పట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకతను వెళ్లగక్కారని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు దూస రాజేశం, బండారి శివ, వేముల హరికృష్ణ, మీర్ లక్ష్మీనారాయణ, సయ్యద్ షాదాబ్, జిందం అనిల్, దూస ఈశ్వరి, చిలుక ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో RI అడ్మిన్ కిరణ్ కుమార్ సస్పెండ్..

- డ్యూటీల కేటాయింపులో నిర్లక్ష్యం.. అవినీతి ఆరోపణలపై వేటు..!

జగిత్యాల జిల్లా / సెప్టెంబర్ 06 ప్రజాదివాస్



జగిత్యాల పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో విధులు నిర్వహిస్తున్న =× అడ్మిన్ కిరణ్ కుమార్‌పై ఉన్నతాధికారులు సస్పెన్షన్ వేటు వేశారు. గత కొంతకాలంగా సిబ్బందికి డ్యూటీల కేటాయింపు విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారనే ఆరోపణలు కిరణ్ కుమార్‌పై వినిపిస్తున్నాయి. అంతేకాదు.. కొంతమంది సిబ్బందికి డ్యూటీలు ఇవ్వకుండా, వారి నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేశారనే ఆరోపణలు కూడా తెరపైకి వచ్చాయి. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారుల దృష్టికి ఫిర్యాదులు వెళ్లడంతో విచారణ అనంతరం చర్యలకు ఉపక్రమించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో కిరణ్ కుమార్‌ను సస్పెండ్ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

# యువత మైదానాల్లో రాణించాలి.. ఫోన్లతో కాలక్షేపం వద్దు: మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

- రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు జిల్లా జట్ల ఎంపిక ప్రక్రియ నిర్వహణ
- క్రీడలతో శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసం పెరుగుతాయి: పుల్కం రాజు
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లాకు క్రీడల్లో ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలి
- రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం విద్యారంగానికి మైలురాయి

వేములవాడ / సెప్టెంబర్ 6 ప్రజాదివాస్



వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం జిల్లా స్థాయి బాలురు, బాలికల కబడ్డీ జట్ల ఎంపిక ప్రక్రియ ఘనంగా నిర్వహించారు. ఈ నెల 26, 27, 28 తేదీల్లో జరగనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను దృష్టిలో ఉంచుకుని నిర్వహించిన ఈ ఎంపికల్లో జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ, నేటి యువత స్మార్ట్‌ఫోన్లకే పరిమితం కాకుండా క్రీడా మైదానాల్లో ఎక్కువ సమయం గడపాలని సూచించారు. ఫోన్ల ద్వారా లభించే తాత్కాలిక వినోదం కంటే క్రీడలు అందించే అనుభవాలు జీవితానికి ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో జిల్లాకు చెందిన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చాటుకుని ముందంజలో నిలవాలని ఆకాంక్షించారు. క్రీడలు శారీరక దారుఢ్యాన్ని పెంపొందించడమే కాకుండా మానసిక ఉల్లాసం, క్రమశిక్షణ, స్నేహభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్న పుల్కం రాజు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల భవిష్యత్తు కోసం పలు విప్లవాత్మక సంస్కరణలను అమలు చేస్తున్నారని అన్నారు. రాజన్న సిరిసిల్ల నియోజకవర్గంలో సుమారు రూ.200 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యారంగంలో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుందని తెలిపారు.నాణ్యమైన విద్యతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు. రాష్ట్రస్థాయి పోటీల కోసం క్రీడాకారుల ఎంపికను పారదర్శకంగా, క్రమశిక్షణతో నిర్వహించిన నిర్వాహకులను ఈ సందర్భంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, రాజన్న సిరిసిల్ల జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు, సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# మూడేళ్ల బాలుడి ప్రాణాలు తీసిన ట్రాన్స్‌ఫార్మర్.. కాపాడబోయిన తండ్రికీ షాక్!



భీమదేవరపల్లి మండలం / సెప్టెంబర్ 06 ప్రజాదివాస్

భీమదేవరపల్లి మండలం గొల్లపల్లి శివారులో శనివారం సాయంత్రం విషాద ఘటన చోటుచేసుకుంది. కొత్తగా ఏర్పాటు చేసిన 16 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ఎర్త్ వైర్‌ను తాకి మూడేళ్ల బాలుడు విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందాడు. వీరభద్రనగర్ గ్రామానికి చెందిన బానోత్ సంపత్, సునిత దంపతుల కుమారుడు బానోత్ రిషి (3) ఆడుకుంటూ ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లాడు. అక్కడ ఎర్త్ వైర్‌ను తాకడంతో ఒక్కసారిగా విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. బాలుడిని కాపాడేందుకు ప్రయత్నించిన తండ్రి సంపత్‌కు సైతం విద్యుత్ షాక్ తగిలింది. అయితే రిషి అప్పటికే అక్కడికక్కడే మృతిచెందాడు.కూలీ పనులకు వెళ్లిన తల్లిదండ్రులు తిరిగి వచ్చేసరికి కుమారుడు మృతిచెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. కళ్లముందే కుమారుడు ప్రాణాలు కోల్పోవడంతో తల్లిదండ్రుల రోదనలు స్థానికులను కలచివేశాయి. ఎర్త్ వైర్‌లో విద్యుత్ ప్రవాహం ఉండటమే ప్రమాదానికి కారణమై ఉండొచ్చని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు సమయంలో భద్రతా ప్రమాణాలు పాటించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజు తెలిపారు.

# భీమేశ్వర స్వామివారిని దర్శించుకున్న ప్రిన్సిపల్ జిల్లా జడ్జి

వేములవాడ / సెప్టెంబర్ 06 ప్రజాదివాస్



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రిన్సిపల్ జిల్లా జడ్జి పి. నీరజ కుటుంబ సమేతంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధాలయమైన శ్రీ భీమేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం స్వామివారి సన్నిధిలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులలో భాగంగా స్వామివారికి కోడె మొక్కు చెల్లించుకున్నారు.పూజల అనంతరం మండపంలో వేద పండితులు, అర్చకులు వారికి వేదాశీర్వచనం అందించారు. ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ స్వామివారి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. ఈ వివరాలను ఆలయ పీఆర్వో పెరిక శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## వేములవాడ శ్రీ రాజా రాజేశ్వర దేవస్థానం శ్రావణం ముగింపు వేళ కిక్కిరిసిన వేములవాడ క్షేత్రం.. క్యూలైన్లలో భక్తుల అవస్థలు

– భీమేశ్వర స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తజనం:ద గంటల తరబడి నిరీక్షణ

వేములవాడ / సెప్టెంబర్ 06 ప్రజాదివాస్



పవిత్రమైన శ్రావణమాసం ముగింపునకు చేరుకోవడంతో వేములవాడ భీమేశ్వర స్వామివారి ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది.
శ్రావణమాసంలో చివరి ఆదివారం కావడం, దానికితోడు సెలవు రోజు కూడా కావడంతో వేములవాడ రాజన్న క్షేత్రానికి భక్తజనం తండోపతండాలుగా తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే స్వామివారి దర్శనార్థం వేలాది మంది భక్తులు ఆలయ ప్రాంగణానికి చేరుకుని క్యూలైన్లలో పెద్ద ఎత్తున నిలబడ్డారు. ప్రత్యేకించి చంటి పిల్లలు, వృద్ధులతో వచ్చిన భక్తులు గంటల తరబడి క్యూలైన్లలోనే వేచి ఉండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ యంత్రాంగం, అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తూ నీటి సదుపాయం, క్యూలైన్ల నిర్వహణను పరిశీలించారు. ప్రస్తుతం శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ప్రధాన ఆలయ పునర్నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతుండటంతో, భక్తుల దర్శనాల కోసం ప్రత్యామ్నాయంగా భీమేశ్వర స్వామివారి ఆలయంలోనే ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అయితే, సాధారణ రోజులతో పోలిస్తే అక్కడ స్థలం పరిమితంగా ఉండటం, మరోవైపు భక్తుల సంఖ్య ఊహించని రీతిలో పెరగడంతో ప్రాంగణం అంతా జనసంద్రంగా మారింది. సరైన స్థలభావన లేకపోవడంతో ఆలయానికి వచ్చిన పవిత్ర భక్తజనం కొంత అసౌకర్యానికి గురయ్యారు.

## పార్టీ బలోపేతమే లక్ష్యం - బీజేపీ అర్బన్ మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం

– ప్రజా సమస్యలపై పోరాటాలకు సిద్ధంగా ఉండాలి కార్యకర్తలే పార్టీకి వెన్నెముక : రేగుల సంతోష్ బాబు



వేములవాడ / సెప్టెంబర్ 6 ప్రజాదివాస్

వేములవాడ భారతీయ జనతా పార్టీ అర్బన్ మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం మండల పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రేగుల సంతోష్ బాబు హాజరై నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై చేపట్టాల్సిన పోరాటాలు, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే అంశాలపై విస్తృతంగా చర్చించారు. పార్టీ అభివృద్ధిలో కార్యకర్తల పాత్ర కీలకమని, ప్రతి ఒక్కరూ ప్రజలతో మమేకమై పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చంద్రగిరి ప్రశాంత్, మండల ఉపాధ్యక్షుడు ఎరుగొక్కుల రమేష్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు గోనె భాస్కర్, మండల కార్యదర్శి సంజీవరెడ్డి, సీనియర్ నాయకులు రేగుల పరుశురాం, పల్లెబోయిన అంజన్న యాదవ్, కొమురె అంజన్న, జింక శేఖర్, శక్తికేంద్రం ఇంచార్జ్ పెరంగని మల్లేశం, భూత్ అధ్యక్షుడు ఎడ్ల హరీష్, నాయకులు చొక్కాల ప్రశాంత్, మంజెడి రాంబాబు, గుగ్గిళ్ల చిన్న తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మి నరసింహ స్వామి ఆరవ వార్షికోత్సవం వేడుకలు

– కళ్యాణ మహోత్సవ నిర్వహణ దాత చిట్నేని వెంకటేశ్వర్లు

ముస్తాబాద్/ సెప్టెంబర్ 5 ప్రజా దివాస్



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ఆరవ వార్షికోత్సవం సందర్భంగా గూడెం వాస్తవ్యులు చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు దంపతుల ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆరవ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకం నిర్వహించి లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవ హోమం కార్యక్రమాన్ని కనుల పండుగగా పండితులతో కలిసి ఘనంగా నిర్వహించారు అనంతరం అన్నదాన ప్రసాదం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో చిట్నేని మాధవి వెంకటేశ్వరరావు, సంధ్య మనోహర్రావు, విద్యాసాగర్ రావు రవీందర్ రావు గ్రామ సర్పంచ్ తాటి పెళ్లి శంకర్ విష్ణు చిట్నేని శ్రీనివాసరావు పలువురు మహిళలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం:? మండల కాంగ్రెస్ అధ్యక్షులు మునిగెల రాజు

– గోపాల్రావుపల్లె, అంకుషపూర్‌లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు భూమిపూజ
– లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ
– అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందిస్తాం

తంగళ్లపల్లి మండలం/ సెప్టెంబర్ 6 ప్రజాదివాస్

నిరుపేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తోందని మండల కాంగ్రెస్ అధ్యక్షులు మునిగెల రాజు అన్నారు. పేదల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. గోపాల్రావుపల్లె, అంకుషపూర్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో కలిసి గృహ నిర్మాణ పనులకు భూమిపూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి సొంతింటి కలను ప్రభుత్వం నిజం చేస్తోందన్నారు. అనంతరం పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను పంపిణీ చేశారు. కార్పొరేట్ వైద్యం చేయించుకోలేని పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ కొండంత అండగా నిలుస్తోందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిరుపేద కుటుంబాలకు ఆర్థికంగా భరోసా కల్పిస్తున్నాయని చెప్పారు. అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని, ప్రజా ప్రభుత్వంలో అవకతవకలకు తావు లేదని స్పష్టం చేశారు. సంక్షేమ ఫలాలు పారదర్శకంగా అర్హులకు చేరేలా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ళ నర్సింగం, గ్రామ సర్పంచ్ ప్రేమ్,



శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు పొన్నాల పర్శరాములు, ఇట్టిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఆరేపెల్లి బాలు, లింగాల భూపతి, బండి పర్శరం, ప్రశాంత్, తిరుపతి, మిరాల శ్రీనివాస్, రవి, ప్రేమ్, లక్ష్మణ్, శ్రీనివాస్, రాజేశం, వెంకటరెడ్డి, సారయ్య, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కలను నిజం చేస్తున్న ప్రజా ప్రభుత్వం

– వేములవాడ 15వ వార్డులో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన
– తొలి విడత గృహప్రవేశాలు ఆదర్శం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

వేములవాడ / సెప్టెంబర్ 6 ప్రజాదివాస్

నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అన్నారు. సొంత స్థలం ఉండి ఇల్లు నిర్మించుకోలేని పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఆదివారం వేములవాడ పట్టణంలోని 15వ వార్డులో గుడిసె మాధురి అనే లబ్ధిదారురాలికి మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు



మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో పట్టణంలో తొలి విడత కింద మంజూరైన ఇండ్లలో అధిక శాతం నిర్మాణాలు ఇప్పటికే పూర్తయ్యాయని తెలిపారు. లబ్ధిదారులు తమ సొంత గృహాల్లో గృహప్రవేశాలు చేసుకోవడం ఆనందదాయకమని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. తాజాగా ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ఈ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందని, ఇంటి నిర్మాణాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపడతారని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంఘ స్వామి యాదవ్, గుడిసె కరుణాకర్, పలువురు స్థానిక నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## గర్జనపల్లి టు పెద్దపల్లి

– విజ్ఞాన యాత్రకు కదిలిన విద్యార్థులు

వీర్నపల్లి సెప్టెంబర్ 6 ప్రజాదివాస్

ధూమా నాయక్ ట్రస్ట్ సహకారంతో ఉమ్మడి గర్జనపల్లి ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 80 మంది విద్యార్థులు ఆదివారం విజ్ఞాన యాత్రకై బయలుదేరి వెళ్లారు. అందులో భాగంగా పెద్దపల్లి జిల్లాలోని కలెక్టరేట్, కమిషనరేట్, ఎన్టీపీసీ, బసంత్ నగర్ సిమెంట్ ఫ్యాక్టరీ, తదితర పర్యాటక ప్రాంతాలను సందర్శించారు. పెద్దపల్లి డిప్యూటీ కమిషనర్ భూక్యా రాంరెడ్డి విద్యార్థులకు బ్రిటిష్ కాలం నాటి ప్రఖ్యాత సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం విద్యార్థులు పెద్దపల్లి కలెక్టరేట్ చేరుకొని, జిల్లా పాలన విధానంపై అవగాహన పొందారు. బసంత్ నగర్ లో సిమెంట్ ఫ్యాక్టరీ, రామగుండం చీూజ లో విద్యుత్ ఉత్పత్తి విధానాన్ని ఉపాధ్యాయులు వివరించారు. సమాజంలో అధికారుల బాధ్యతలు ఎలా ఉన్నాయో స్వయంగా చూసి తెలుసుకున్నారు. తాము కూడా బాగా చదివి ఉన్నత స్థాయిలో ఎదిగి గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తెస్తామని విద్యార్థులు తెలిపారు. ఈ సందర్భంగా డి.సి.పి రాంరెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవానికి మించిన పాఠాలు ఉండవని, చెవితో విన్న చదువు కంటే, కంటితో చూసి, ప్రత్యక్ష అనుభవం ద్వారా ఎంతో నేర్చుకుంటారని, అందుకే ధూమ నాయక్ ట్రస్ట్ సహకారంతో వ్యయప్రయాసలకు ఓర్చి సైతం విద్యార్థులకు విజ్ఞాన యాత్ర ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో వీర్నపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను కూడా తీసుకెళ్లనున్నట్లు తెలిపారు.




వీరి యాత్ర కోసం చొరవ చూపిన ధూమా నాయక్ ట్రస్ట్ చైర్ పర్సన్ శ్రీమతి విజయ రాంరెడ్డి కి గర్జనపల్లి సర్పంచ్ బుచ్చగారి రాకేష్ గౌడ్, తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థుల వెంట ఉపాధ్యాయులు బలరాం, శ్రీనివాస్, గజన్, శే

## గురువుల సేవలకు ఘన గౌరవం.. తాళ్లల్లపల్లెలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

– ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయుల సేవలకు గుర్తింపు

ఇల్లంతకుంట మండలం / సెప్టెంబర్ 6 ప్రజాదివాస్



ఇల్లంతకుంట మండలంలోని తాళ్లల్లపల్లె ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (ఎంపీపీఎస్)లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల భవిష్యత్‌కు బాటలు వేస్తూ సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్న ఉపాధ్యాయులను పాఠశాల చైర్‌పర్సన్ మీసాల లీలా, గ్రామ సర్పంచ్ మీసాల కనకరాజు సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులకు విజ్ఞానాన్ని అందించి మంచి పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అమూల్యమైందని పేర్కొన్నారు. గురువుల సేవలను గుర్తిస్తూ వారిని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొని ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. గురువుల పట్ల తమ గౌరవాన్ని వ్యక్తం చేస్తూ విద్యార్థులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.

ప్రజా దివాన్ తెలుగు దినపత్రిక TGTEL/25/A0827



# డైరెక్టర్ బొబ్బిలి వెంకట్ రెడ్డి సేవలు చిరస్మరణీయం మడే బిక్షపతి

**- ఎస్సీ ఎస్టీ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడే బిక్షపతి**

ప్రజాదివాస్

వరంగల్ జిల్లా శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తూ ఆగస్టు 31 నా ఉద్యోగ విరమణ చేసిన బొబ్బిలి వెంకట్ రెడ్డి వ్యాయామ ఉపాధ్యాయులు ఉద్యోగ విరమణ కార్యక్రమము హనుమకొండలోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగినది ఈ కార్యక్రమానికి ఎస్సీ ఎస్టీ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హాజరై వారిని ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వెంకట రెడ్డి వ్యాయామ ఉపాధ్యాయులుగా సుదీర్ఘకాలం పని చేశారని వారి సర్వీసులో





సెలవులు కూడా వినియోగించుకోకుండా పూర్తి ఆరోగ్యంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో విద్యార్థులను చక్కగా తీర్చిదిద్దారని జాతీయస్థాయి వాలీబాల్ ప్లేయర్గా ఎన్నో పోటీల్లో పాల్గొని అవార్డులు పొందారని అలాంటివారు వారి ఉపాధ్యాయ సేవలో ఎంతోమంది విద్యార్థులను క్రమశిక్షణతో శిక్షణ ఇస్తూ ఎంతోమందిని స్పోర్ట్స్ కోటా ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలలో స్థిరపడేలా చేశారని ఆదివారం ఈ కార్యక్రమానికి హాజరై వారిని ఘనంగా సన్మానించిన వారి పూర్వ విద్యార్థుల ను చూస్తే వారు గొప్ప స్థానాల్లో స్థిరపడడానికి కారణమైన వెంకట్ రెడ్డి గొప్పతనం తెలుస్తుందని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు వీరితోపాటు హనుమకొండ జిల్లా నేతాజీ వాలీబాల్ అసోసియేషన్ క్రీడాకారులు ఘనంగా సత్కరించారు టిఆర్ఎస్ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ద్రోణా చార్యులు డాక్టర్ గట్టి ఎల్లయ్య శేఖర్ గౌడ్ ఎక్స్ ఎంపీడీవో కృష్ణయ్య ఉమ్మడి జిల్లా సివిల్ కోర్ట్ ఏవో విన్న కుమార్ ఏసీపి నాగయ్య బొబ్బిలి యాకోబు రెడ్డి ఏసీబీ ఏసీపి బొబ్బిలి లింగారెడ్డి మర్రి ఇంద్రసేనా రెడ్డి డాక్టర్ సత్యం పాపి రెడ్డి సంపత్ రాజు బాణాల వెంకన్న రామ్ రెడ్డి హరి మొదలగువారు పాల్గొన్నారు.

# పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయం

**- పేదల సొంత ఇంటి కల నెరవేర్చడం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం**

**- నూతన ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**

ప్రజాదివాస్



ఆత్మకూరు మండలం లింగమడుగు పల్లి, కామారం,గుడెప్పాడ్ గ్రామాల్లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేసి, సందర్భంగా లబ్ధిదారులకు శాలువాతో సన్మానించి, కుటుంబ సభ్యులతో ఆనందాన్ని పంచుకున్నారు.ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభోత్సవం చేయడం ఎంతో సంతోషకరంగా ఉందని,పేదల కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని,ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు.

# జగ్గయ్యపేట పట్టణం లోని 5 వ వార్డులో నూతన విద్యుత్ స్తంభాలు వీధి లైట్స్ ఏర్పాటు

ప్రజాదివాస్



నూతన విద్యుత్ స్తంభాలు వీధి లైట్స్ ఏర్పాటు మున్సిపల్ కౌన్సిలర్ వట్టెం మనోహర్ స్థానిక జగ్గయ్యపేట పట్టణం లోని 5 వ వార్డులో చాలా కాలంగా గౌతమి స్కూల్ సమీపంలో లో విద్యుత్ స్తంభాలు వీధి లైట్స్ లేక ఆ ప్రాంత ప్రజలు ఇబ్బంది పడుతూ వారి విజ్ఞప్తి మేరకు మున్సిపల్ కౌన్సిలర్ వట్టెం మనోహర్ విద్యుత్ శాఖ అధికారులు ఏఈ ఎవ లతో మాట్లాడి సమస్య పరిష్కారం చేసి నూతనముగా 2 విద్యుత్ స్తంభాలు లైట్స్ ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా మనోహర్ ఏఈ ఐవ ధన్యవాదాలు తెలియజేసారు స్థానిక ప్రజలు కూడా కౌన్సిలర్ మనోహర్ కు ధన్యవాదములు తెలియజేశారు

# ఇనగాల వెంకట్రామ్ రెడ్డి జన్మదిన సందర్భంగా రెడ్ క్రాస్‌లో రక్తదాన శిబిరం

ప్రజాదివాస్



హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి 58వ జన్మదిన వేడుకల సందర్భంగా హనుమకొండలోని రెడ్ క్రాస్ సొసైటీ రక్త కేంద్రంలో, పర్కాల్ , ఆత్మకూరు , ఊకల్ లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరాన్ని ఇనగాల అవంతి వెంకట్రామ్ రెడ్డి మరియు రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన దాతలకు సర్టిఫికెట్లు అందజేశారు.

అలాగే రక్తదాతలకు ఇనగాల ట్రస్ట్ ఆధ్వర్యంలో టీ-షర్ట్స్ పంపిణీ చేశారు. రక్తదానం చేసి ప్రాణదానానికి సహకరించిన దాతలను ఈ సందర్భంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బందితో పాటు యువ వైద్యులు డా. లక్ష్మీ స్వరన్, డా. ఐశ్వర్య, డా. జార్జిన్ తదితరులు పాల్గొన్నారు.రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడేందుకు ముందుకు రావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# ఇంటింటికి బాకీ కార్డులు పంచిన నంచర్ల సర్పంచ్ కుంటాల వనజ శ్రీనివాస్

ప్రజాదివాస్

తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల.ఈశ్వర్ ఆదేశాల మేరకు ఆదివారం జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం నశీచర్ల గ్రామంలో గ్రామ సర్పంచ్ కుంటాల వనజ శ్రీనివాస్ ఆధ్వర్యంలో..కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన గ్యారంటీలను అమలు చేయనందుకు నిరసనగా ఇంటింటికి బాకీ కార్డును పంచిన బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా సర్పంచ్ వనజ మాట్లాడుతూ మహిళలకు నెలకు 2500 హామీ ఏమైందని బీడీ కార్మికులకు, వృద్ధులకు పెన్షన్ నెలకు 4000 హామీ దివ్యాంగులకు పెన్షన్ నెలకు 6000 హామీ కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ లకు లక్ష తో పాటు తులం బంగారం హామీ ఎటుపాయనని విద్యార్థినిలకు స్కూటీ లు హామీ ఫీజు రియంబర్స్మెంట్, కాలేజీ విద్యార్థులకు ఫీజుబకాయులు చెల్లిస్తామని ఇచ్చిన హామీ రైతు భరోసా,కౌలు రైతులకు,రైతులకు 2లక్షల రుణమాఫీ హామీ

వరి పంటకు 500 బోనస్ హామీ రైతు కూలీలకు ఉపాధి హామీ సంవత్సరానికి 12000 హామీ నిరుద్యోగులకు సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు హామీ, నిరుద్యోగ భృతి హామీ విద్యా భరోసా కార్డు హామీ ఆటో కార్మికులకు సంవత్సరానికి 12 వేల హామీ పైన ఇచ్చిన హామీలన్నీ మీరు 1000 రోజుల పాలనలో ఒక్కొక్క కుటుంబానికి ఎంత అయితే బాకీ ఉన్నారో అవి చెల్లించే వరకు బి.ఆర్.ఎస్ పార్టీ ప్రజల పక్షాన ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గోలి సురేందర్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న మాజీ





ఉపసర్పంచ్ తిరుపతి యాదవ్ యూత్ అధ్యక్షులు తీగల వేణు నాయకులు గుండారం భీమయ్య లక్ష్మీకాంతం దీకొండ రాజు సురేందర్ల శ్రీనివాస్ లచ్చయ్య రాములు భూమయ్య టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# జర్నలిస్టుల హక్కుల కోసం.. టీఎంజేఎఫ్ సమరశంఖం!

**- 12న హైదరాబాదులో నిర్వహించనున్న 3వ రాష్ట్ర మహాసభలు..**

**కరపత్రాలను ఆవిష్కరించిన మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ వై. నరోత్తం**

ప్రజాదివాస్

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలో తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం (టీఎంజేఎఫ్) 3వ రాష్ట్ర మహాసభలకు సంబంధించిన కరపత్రాలను శనివారం జహీరాబాద్ పట్టణంలో ఆవిష్కరించారు.ఫోరం రాష్ట్ర అధ్యక్షులు, వ్యవస్థాపకులు బూర్గుల నరేందర్ మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్ర నాయకులు చెల్మెడ అనిల్‌కుమార్, బొడ్డు నాగేష్



ఆధ్వర్యంలో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ వై. నరోత్తం చేతుల మీదుగా కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా టీఎంజేఎఫ్ రాష్ట్ర నాయకులు చెల్మెడ అనిల్‌కుమార్ మాట్లాడుతూ “జనం కోసం జర్నలిజం.. ప్రజల గొంతుకకు స్వేచ్ఛ.. జర్నలిస్టు కలానికి భద్రత.. మీడియాలో సామాజిక ప్రాతినిధ్యం” అనే లక్ష్యాలతో టీఎంజేఎఫ్ పనిచేస్తోందన్నారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు మీడియాలో సామాజికంగా అణగారిన వర్గాలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.జర్నలిస్టుల హక్కులు, సమస్యలపై ఐక్యంగా పోరాడేందుకు రాష్ట్ర మహాసభలు వేదికగా నిలవనున్నాయని తెలిపారు. ఈ నెల 12న హైదరాబాదులో నిర్వహించనున్న టీఎంజేఎఫ్ 3వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని జర్నలిస్టులు, ప్రజలు, మాదిగ సమాజ ప్రతినిధులకు అనిల్‌కుమార్ పిలుపునిచ్చారు.

# జన్మదిన వేళ.. 320 మంది రక్తదానం

**- ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి జన్మదినం సందర్భంగా పలు ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు**

ప్రజాదివాస్

జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలతో నిర్వహించారు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి. ఆయన 58వ జన్మదినాన్ని పురస్కరించుకుని ఇనగాల ఛారిటబుల్ ట్రస్ట్, రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో పరకాల, ఆత్మకూరు, ఊకల్, హనుమకొండలో రక్తదాన శిబిరాలు నిర్వహించారు. పరకాల పరిధిలో జరిగిన భారీ శిబిరంలో 320 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. గీసుకొండ మండలం పద్మావతి ఫంక్షన్‌హాల్‌లో సంగెం, గీసుకొండ మండలాలతో పాటు 15, 16, 17 డివిజన్ల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. రక్తదాతలకు ఇనగాల ఛారిటబుల్ ట్రస్ట్ తరఫున టీషర్టులు, రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి మాట్లాడుతూ తన జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించిన




నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడేందుకు ముందుకొచ్చిన యువతను అభినందించారు. ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. వేడుకలకు వచ్చిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమాల్లో ఇనగాల అవంతి వెంకట్రామ్‌రెడ్డి, రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యుడు ఇ.వి. శ్రీనివాస్‌రావు, వైద్యులు డా. లక్ష్మీ స్వరన్, డా. ఐశ్వర్య, డా. జార్జిన్, రెడ్‌క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వెయ్యి రోజుల విఫల పాలనపై బీఆర్ఎస్ నాయకుల నిరసన!





ప్రజాదివాస్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు అశ్వారావుపేట నియోజకవర్గ ఇంచార్జి మెచ్చా నాగేశ్వరావు పిలుపుతో అశ్వారావుపేట బీఆర్ఎస్ యువ నాయకులు, మాజీ సర్పంచ్ నారం రాజశేఖర్ ఆధ్వర్యంలో మల్లాయిగూడెం గ్రామపంచాయతీలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య పాలనపై నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

**పల్లెల అభివృద్ధి ఎక్కడ? పారిశుధ్యం ఎక్కడ?**
**ప్రజలకు మిగిలింది సమస్యలేనా?**

మల్లాయిగూడెం గ్రామపంచాయతీలో పల్లెల విధ్వంసం పడకేసిన పారిశుధ్యంపై ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగడుతూ బీఆర్ఎస్ నాయకులు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ మడకం మంగయ్య, మడివి కన్నయ్య, సున్నం కృష్ణ, వార్డు సభ్యులు వీర లక్ష్మి, వేల్పుల దుర్గ, తుట్టి సీతమ్మ, మాజీ వార్డు నెంబర్ మడకం లక్ష్మి, కృష్ణ బాబు, లింగయ్య, సంజయ్, వెంకన్నబాబు, సుధాకర్, శివ, నాగేంద్ర బాబు, శివకాంత్, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కోకో గింజల కొనుగోలు కేంద్రం ప్రారంభించిన : ఎమ్మెల్యే జారే

**- రైతులకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా పని చేయాలి**

ప్రజాదివాస్



అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసాని పద్మశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్న కాసాని గార్డెన్స్ నందు తెలంగాణ కోకో కంపెనీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కోకో గింజల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గం లో కోకో సాగుపై ఆధారపడి జీవిస్తున్న రైతులకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావడం ఎంతో అవసరమన్నారు. కోకో గింజలను రైతులు దళారులను ఆశ్రయించకుండా నేరుగా కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకునే అవకాశం కల్పించడం ద్వారా రైతులకు గిట్టుబాటు ధర లభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కోకో పంట సాగు విస్తీర్ణం పెరుగుతున్న నేపథ్యంలో రైతులకు అవసరమైన మార్కెటింగ్ సదుపాయాలు మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. వ్యవసాయ రంగాన్ని మరింత అభివృద్ధి చేసి రైతులకు అండగా నిలిచేలా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందన్నారు. కోకో రైతులకు మార్కెటింగ్ విషయంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్ర రావు, అశ్వారావుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆద్య మెడిసిన్ స్టోర్‌ను ప్రారంభించిన చంద్రారెడ్డి

**- 30% నుండి 80% వరకు రాయితీతో జెనెరిక్ మందులు లభ్యం..**

ప్రజాదివాస్



శిల్పానగర్‌లోని సెరెనిటీ మోడల్ హైస్కూల్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'ఆద్య మెడిసిన్ స్టోర్' ను ఘనంగా ప్రారంభమైంది. ఆద్య మెడిసిన్ స్టోర్ ను ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కౌన్సిలర్లు, ప్రముఖులు హాజరై నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి మాట్లాడుతూ... సామాన్య, మధ్యతరగతి ప్రజలపై వైద్య ఖర్చుల భారం పెరుగుతున్న తరుణంలో 30 శాతం నుండి 80 శాతం వరకు భారీ రాయితీతో నాణ్యమైన జెనెరిక్ ఔషధాలను అందుబాటులోకి తేవడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. స్థానిక ప్రజలందరూ ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. నిరంతరం మందులు వాడాల్సిన దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు నాణ్యమైన జెనెరిక్ మందులను అత్యంత చవకగా అందించడమే తమ లక్ష్యమని స్టోర్ నిర్వాహకులు తెలిపారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న బొప్పనపల్లి సర్పంచ్ అమృత్

ప్రజాదివాస్







బొప్పనపల్లి: గ్రామంలో ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు బొప్పనపల్లి గ్రామ సర్పంచ్ అమృత్ తెలిపారు. గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఎస్సీ కాలనీలో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించడంతో పాటు నూతన పైప్‌లైన్ ఏర్పాటు చేయించారు. దీంతో కాలనీ ప్రజలకు తాగునీటి సరఫరా మరింత సులభతరం కానుంది. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని సర్పంచ్ అమృత్ తెలిపారు. అదేవిధంగా బొప్పనపల్లి నుంచి ఝరాసంగం వెళ్లే ప్రధాన దారిలో రహదారిపై ఏర్పడిన గుంతలను గుర్తించి, వాటిలో మట్టి వేయించి రహదారిని సరిచేయించారు. వాహనదారులు, గ్రామ ప్రజలు ఇబ్బందులు పడకుండా తాత్కాలికంగా రహదారి గుంతలను పూడ్చే చర్యలు చేపట్టారు. గ్రామంలో ప్రజలకు అవసరమైన తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం తదితర మౌలిక వసతుల సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని సర్పంచ్ అమృత్ తెలిపారు. ప్రజల సహకారంతో బొప్పనపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.

# విద్యుత్ షాక్ తో శ్రీ ఆంజనేయ క్రషర్ లో పనిచేస్తున్న యువకుడు మృతి

ప్రజాదివాస్

మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన యువకుడు జగిత్యాల జిల్లా వెల్గటూర్ శ్రీ ఆంజనేయ క్రషర్ల ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది స్థానిక ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం వెల్గటూర్ గ్రామం లో శ్రీ అంజనేయ క్రషర్ లో పనిచేస్తున్న రాహుల్ బైగా 21సం " అనే యువకుడు విద్యుత్ షాక్ తో మృతి చెందాడు మృతుడిది మధ్యప్రదేశ్ రాష్ట్రం సైడో ర్ జిల్లా గుర్తరా మండలం పటేర్ టోలా గ్రామం కు చెందిన రాహుల్ బై గా తేదీ 05-09-2026నా క్రషర్లు లో పని చేస్తూ ఉండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగలగా వెంటనే యువకుడిని చికిత్స నిమిత్తం మంచిర్యాల జిల్లా లక్సేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడి డాక్టర్లు పరీక్షించి అప్పటికే చనిపోయినట్లు తెలిపారు మృతుని సోదరుడు చోటు బైగా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని శవానికి పోస్టుమార్టం జరిపిన అనంతరం మృతదేహాన్ని రక్త బంధువులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు

# శ్రావణమాసం సందర్భంగా కేతకి సంగమేశ్వర ఆలయంలో ఎంపీ సురేష్ కుమార్ షట్కార్ ప్రత్యేక పూజలు



ప్రజాదివాస్

శ్రావణమాసం సందర్భంగా ఝరాసంగం మండలంలోని ప్రసిద్ధ కేతకి సంగమేశ్వర దేవాలయంలో ఎంపీ సురేష్ కుమార్ షట్కార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న ఎంపీ సురేష్ కుమార్ షట్కార్‌కు ఆలయ అర్చకులు, ధర్మకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎంపీ సురేష్ కుమార్ షట్కార్ స్వామివారిని దర్శించుకుని గర్భగుడిలో ప్రత్యేక పూజలు, అభిషేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలను నిర్వహించి ఎంపీకి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ పవిత్రత, ఆధ్యాత్మిక విశిష్టతను ఎంపీ కొనియాడారు. శ్రావణమాసం సందర్భంగా కేతకి సంగమేశ్వర స్వామివారిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, సర్పంచ్లు , మండల నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, భక్తులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి కలకు సాకారం.. సొంతింటి సంతోషానికి చిరునామా.. ఇందిరమ్మ ఇల్లు

**- రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. సిద్దం ఉజ్వల్ రెడ్డి**



ప్రజాదివాస్

జహీరాబాద్ మండలంలోని అనేగుంట గ్రామంలో నాగన్ గిరి నారాయణ నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. సిద్దం ఉజ్వల్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుడి కుటుంబ సభ్యులు డా. సిద్దం ఉజ్వల్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డా. సిద్దం ఉజ్వల్ రెడ్డి మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రధాన లక్ష్యమని అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, మరిన్ని అర్హులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. సొంత ఇల్లు నిర్మించుకున్న కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, కొత్త ఇంటిలో వారు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, అనేగుంట సర్పంచ్ నరేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ శిరీష సురేందర్ రెడ్డి, కౌన్సిలర్లు శ్రీధర్ రెడ్డి, జాఫర్, జావిద్, మాజీ ఎంపీటీసీ నాగిశెట్టి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, నరేష్ బబ్లూ, సీనియర్ నాయకులు మైనొద్దిన్ పటేల్, నర్సింహారెడ్డి, నర్సింహా యాదవ్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం పట్టా భూముల జోలికి రావద్దు - పరిగి మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి

ప్రజాదివాస్





దోమ మండలం దిరసనం పల్లి గ్రామంలో వెయ్యి రోజుల ప్రభుత్వ పని తీరును నిరసిస్తూ పారిశుధ్యం -గ్రామాల విధ్వాంసం పై జరిగిన కార్యక్రమం లో మండల నాయకులు మాజీ జడ్పీటీసీ నాగిరెడ్డి మాజీ సర్పంచుల నేత రాజిరెడ్డి మాజీ ప్రజాప్రతినిధులు మల్లెశం ప్రభాకర్ రెడ్డి గోపాల్ గౌడ్ తదితరులతో కలిసి మాట్లాడారు కెసిఆర్ హయం లో గ్రామాలు ఎంతో శుభ్రంగా ఉన్నాయని ప్రస్తుతం చేత్త సేకరణ జరగడం లేదు అని ఊళ్ళమిద పడి భూములు దోచుకోవడం తప్పా ఏమి లేదు అన్నారు రానున్న రోజులు మనవే అని అన్నారు ఈ కార్యక్రమం లో పలు మండలాల నాయకులతో పాటు దిరసం పల్లి గ్రామ నాయకులు నావాజ్ రెడ్డి హున్మంత్ ఖాజా లక్ష్మి నారాయణ ఉప సర్పంచ్ హన్మంత్ వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...